జీఓ నెంబర్ 3కి చట్టబద్ధత కల్పించాలి: టీఎస్ ఏటీ ఎఫ్

టి ఎస్ ఏ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మోకాళ్ల శ్రీనివాసరావు కబ్బాకుల రవి

సమ్మక్క సారలమ్మ , కొమరం భీం, రాంజీ గోండు, బిర్సా ముండా, సోయం గంగులు దొర పోరాటాలే ఆదివాసీలకు స్ఫూర్తి

ఆదివాసీ ఉపాధ్యాయులు జాతి హక్కులకై పోరాడాలని పిలుపునిచ్చారు

త్వరలో టి ఎస్ ఏ టి ఎఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహణ

టి ఎస్ ఏ టి ఎఫ్ అధ్యక్షులు మోకాళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి ప్రభుత్వాన్ని డిమాండ్

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి25) ఆదివారం ఇల్లందులోని గోవింద్ సెంటర్ లోని పెన్షనర్స్ భవన్ నందు తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ టి ఎస్ ఏ టి ఎఫ్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వివిధ జిల్లాల నుండి రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు హాజరైనారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ఏరియా ఏజెన్సీలో ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధ్యాయ, ఉద్యోగ అవకాశాలు, ఉపాధ్యాయులకు ఏజెన్సీలో పదోన్నతులు కల్పించే విధంగా జీఓ నెం .3కి చట్టబద్ధత కల్పించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఏజన్సీ ప్రాంతాల్లో ఉధ్యోగ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఉద్యోగులకు నూతన పి ఆర్ సి లో హెచ్ ఆర్ ఏ ఏ హెచ్ ఆర్ ఏ ఎస్ సి ఏ వంటి ఏజన్సీ అలవెన్సులు అధిక మొత్తంలో పెంచాలని కోరారు. తద్వారా ఏజెన్సీలో పనిచేయడానికి ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆసక్తి చూపిస్తారని అన్నారు. ఆదివాసీ సామాజిక వర్గం నుండి ఉద్యోగాలు చేస్తున్న ఉపాధ్యాయులు ఉద్యోగులు ఆదివాసీ అస్తిత్వ మనుగడ కోసం, ఆదివాసీల హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ ఉపాధ్యాయులు ఉద్యోగులు ఆదివాసీ గూడేలలో విస్తృతంగా పర్యటించి జాతి హక్కులను ఆదివాసీ ప్రజలకు వివరించి డా. డాక్టర్ అంబేద్కర్ చెప్పినట్లు జాతిని సమీకరించి, బోధించి జాతి హక్కుల కోసం పోరాట ఉద్యమాల బాట పట్టించాలని ఆదివాసీ ఉపాధ్యాయ సమాజాన్ని కోరారు. ఆదివాసీ అస్తిత్వం హక్కుల కోసం ఆదివాసీల స్వయం పాలన కోసం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్నలు కుటుంబ సమేతంగా సమిదలై ఆదివాసీ పోరాటాలకు ప్రేరణగా నిలిచారని, రాంజిగొండ్, కొమరం భీమ్, బిర్సా ముండా, సోయం గంగులు దొర పోరాటాల స్ఫూర్తితో ఆదివాసీలు హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ ఉపాధ్యాయులు ఉద్యోగులను జాగృతం చేయడం కోసం వచ్చే నెలలో టి ఎస్ ఏ టి ఎఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క ఆదివాసీ ఉపాధ్యాయుడు సహకరించి మహా సభలకు హాజయ్యేందుకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వాసం కుమార స్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కుర్సం అంజయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉడతనూరి లింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పీర్ల కృష్ణబాబు, మర్రిపల్లి విజయ్ భాస్కర్, రాష్ట్ర కార్యదర్శులు కుంజ క్రిష్ణ, కోరం సంతోష్ కుమార్, వాసం నాగేశ్వర రావు, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పాయం ఆనందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపల రమేష్ బాబు, మహబూబాబద్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన భిక్షం, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల లక్ష్మయ్య, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు కట్రాజు లింగుస్వామి వివిధ జిల్లాల కార్యవర్గ నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

గంధారి మైసమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే): మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామ పంచాయతీ లో గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర వైభవంగా సాగుతుంది. జాతర చివరి రోజు ఆదివారం చెన్నూర్ ఎమ్మెల్యే వెంకటస్వామి జాతరకు హాజరై కాలభైరవుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జీడికోట లో ఏర్పాటు చేసిన దర్బార్ లో మాట్లాడుతూ గాంధారి ఖిల్లా మైసమ్మ జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీరు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని గాంధారి ఖిల్లా ను టూరిజం స్పాట్ గా ఏర్పాటు చేసేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, ఎమ్మార్వో చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

కిష్టాపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను భూమి పూజ చేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి

నారాయణఖేడ్, వాయిస్ టుడే ఫిబ్రవరి 25: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోల సంజీవరెడ్డి కల్హేర్ మండలం కృష్ణపూర్ గ్రామంలో 10 లక్షల సీసీ రోడ్డు మంజూరు చేసి కొబ్బరి కాయ కొట్టి పూజ చేశారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలదొడ్డి తుకారాం , మాజీ ఎంపీపీ మల్లేశం, వీరిశెట్టి మాజీ పిఎసిఎస్ చైర్మన్ గోపాల్, మాసనపల్లి వై సంగారెడ్డి డి బాలరాజ్ ,దడే సాయిలు ,విఠల్ మాలదొడ్డి , పండరి పటేల్, ఎండీ కయుమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ ఫిబ్రవరి 25 వాయిస్ టుడే ప్రతినిధి: ముక్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా అక్కల రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్ష్మీపాలి క్లినిక్ ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వాకటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలి క్లినిక్ ప్రజలకు అందుబాటులోకి రావడం హర్షనీయమన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల శ్రద్ధతో పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ ప్రాంత ప్రజలు పేదరికంతో మగ్గుతున్నారు కాబట్టి అవసరమైన పరీక్షలు నిర్వహించి తక్కువ ధరలకు మెరుగైన వైద్యం చేయాలనీ ఎమ్మెల్యే సూచించారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జి.లక్ష్మారెడ్డి ,మాగనూరు వైస్ ఎంపీపీ తిప్పయ్య ,కాంగ్రెస్ నాయకులు గణేష్ కుమార్,బోయ రవికుమార్, అబ్దుల్ రహమాన్ ,ఫయాజ్,మేదరి శ్రీనివాసులు ,పాలి క్లినిక్ నిర్వాహకులు అక్కల రవికుమార్ కి ,కాడ్గి విజయ్ కుమార్ డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

బస్తీల్లో పాదయాత్ర నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఉప్పల్ ఎమ్మెల్యే

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నీ అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం హబ్సిగూడ డివిజన్ పరిధిలోని ఓయూ క్యాంప్ నంబర్ 3లో పర్యటించి వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా కరెంట్, నీటి సమస్య తీవ్రంగా ఉంది అని వారు తమ సమస్యలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్వరగానే మళ్ళీ కాలనీలో పర్యటిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రెసిడెంట్ బీవీ చారి,ప్రధాన కార్యదర్శి కంచర్ల సొమిరెడ్డి ,మాజీ కౌన్సిలర్ లక్ష్మి నారాయణ ,కైలాష్ పతిగౌడ్ ,యదగిరి, శంకర్, ఆశమ్, యూసఫ్, బాబా,అమర్ , అబ్దుల్లా బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుల గణనపై ఆదివారం ఖైరతాబాద్ లోని విశ్వేశ్వరయ్య భవన్ లో జరిగిన "మేధోమథనం" సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, తెలంగాణ తొలి బీసీ కమిషన్ ఛైర్మన్ బీఎస్ రాములు, సీనియర్ జర్నలిస్టు మామిడి సోమయ్య, సమావేశం నిర్వాహకులు, ఆలిండియా ఓబీసీ సమాఖ్య అధ్యక్షుడు ఆర్. కోటేశ్వరరావు తదితరులతో పాటు పలువురు మేధావులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

27న చేవెళ్ల సభలో మరో రెండు గ్యారెంటీ పథకాల అమలు ప్రకటన చేస్తాం

కొత్తగూడెం సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి25) మార్చి నెలలో 200 యూనిట్లు లోపు విద్యుత్ బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదు. డ్వాక్రా సంఘాలకు త్వరలో వడ్డీ లేని రుణాలు అందిస్తాం

రేపు సాయంత్రం 43,000 మంది సింగరేణి కార్మికులకు కోటి రూపాయల బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నాం

కావలసినంత నాణ్యమైన విద్యుత్తు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. శ్రీశైలం నాగార్జునసాగర్ ఎస్ ఆర్ ఎస్ పి భారీ ప్రాజెక్టులపై పంప్ స్టోరేజ్ కి ప్రణాళికలు. గత పదివేలుగా విద్యుత్ పాలసీ లేకపోవడంతో రాష్ట్రానికి ఎవరు రాలేదు . త్వరలో కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించబోతోంది. రాబోయే ఐదేళ్లలో సింగరేణిలో బొగ్గు పత్తిని 67 మిలియన్ టన్నుల నుంచి 100 మిలియన్ టన్నులకు పెంచుతాం. రాష్ట్రంలోని బొగ్గు గనులన్నీ సింగరేణికే చెందాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సర్కులర్ జారీ చేసింది. గత పదేళ్లుగా కనీస వేతన చట్టం లేక లక్షలాది కార్మికులు నష్టపోయారు. సీఎల్పీ నేతగా ప్రతి సభలోను ఆ అంశాన్ని ప్రశ్నించినా టిఆర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టింది.

గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కావడంతో సింగరేణిలో ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయింది.

రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉద్యోగం కల్పించడమే ఇందిరమ్మ సంక్షేమ రాజ్యము లక్ష్యం. సింగరేణిలో ప్రారంభించిన సౌర విద్యుత్ ప్రాజెక్ట్ రాష్ట్రానికే కాదు దేశానికి దిశా నిర్దేశం. సింగరేణి సంపదను రాష్ట్ర ప్రజలకు, కార్మికులకు పంచుతాం. కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా అని కెసిఆర్ ప్రశ్నిస్తే రాష్ట్ర ప్రజలు కరెంటు కావాలి కాంగ్రెస్ కావాలని తీర్పునిచ్చారు. గత ప్రభుత్వం ప్రారంభించిన భద్రాద్రి, యాదాద్రి ధర్మల్ విద్యుత్ కేంద్రాలు రాష్ట్రానికి గుదిబండలా మారాయి. విద్యుత్ సరఫరా విషయంలో కాంగ్రెస్ సర్కారు విఫలం చెందితే బాగుండు అని కొందరు మిత్రులు కలలు కంటున్నారు. ఈనెల 27న చేవెళ్లలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి మరో రెండు గ్యారెంటీ పథకాల అమలును లాంఛనంగా ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రామవరం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటు చేసిన 10.5 మెగావట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించి స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు విద్యుత్తు వినియోగించే వారు ఎటువంటి బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. మార్చి నెల నుంచి వారు కరెంటు బిల్లు కట్టాల్సిన అవసరం లేదన్నారు. టిఆర్ఎస్ సర్కారు చేసిన అప్పులు వారు పెట్టే బాధలు మాకు అడ్డంకులు కాబోవు అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కొనసాగిన ఇందిరా క్రాంతి పదం మహిళా సంక్షేమ పథకాన్ని పునః ప్రారంభిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించేందుకు త్వరలో ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుంది అన్నారు. రేపు సాయంత్రం హైదరాబాదులో 43,000 మంది సింగరేణి కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. సింగరేణిలో ప్రారంభించిన సోలార్ పవర్ ప్రాజెక్టు రాష్ట్రానికే కాదు దేశానికే దేశానిర్దేశం చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్టును సఫలీకృతం చేసిన సింగరేణి అధికార యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు తెలిపారు. సింగరేణి అంటే ఉమ్మడి ఖమ్మం జిల్లా, గోదావరి పరివాహక ప్రాంతం, ఉద్యోగాల గనిగా పిలుచుకునే వాళ్ళం. లక్ష అయిదు వేల పైగా ఉద్యోగాలతో జీవన భృతి, రాష్ట్రానికి ఆదాయం ఇవ్వడమే కాదు కరెంటు ఉత్పత్తికి అవసరమైన బొగ్గును ఇస్తుందన్నారు. చదువుకున్న వారికి చదువు రాని వారికి ఉద్యోగాలు కల్పించడంలో సింగరేణి తెలంగాణకు తల మానికంగా నిలుస్తుంది అన్నారు. పెద్ద ఎత్తున ఆదాయం సాధిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలో పనిచేస్తున్న సింగరేణి కార్మికులు యజమానులకు ఆయన అభినందనలు తెలిపారు. సింగరేణిలో సృష్టించే సంపదను రాష్ట్ర ప్రజలు , స్థానిక కార్మికులకు పంచుతామన్నారు. గత పది ఏళ్లలో టిఆర్ఎస్ సర్కార్ మాటలు చెప్పడం తప్ప సింగరేణికి చేసింది ఏమీ లేదు ఫలితంగానే ఉద్యోగుల సంఖ్య గణనీయంగా తగ్గిందని విమర్శించారు. మనకి సంక్షేమ రాజ్యం అని రాజ్యాంగం ప్రకటించింది. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉద్యోగం కల్పించి జీవన పరిస్థితులను మెరుగుపరిచే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఆ మేరకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ద్వారా నలుగురు కార్మికులు చేయాల్సిన పనిని, ఒక కార్మికునీ తో చేయిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారన్న అంశాన్ని తాను సంపూర్ణంగా అంగీకరిస్తున్నట్టు ప్రకటించారు. ప్రజల శ్రమ దోపిడీని ఉపేక్షించబోమ్, కనీస వేతన చట్టం అమలు చేయాలని గత పది సంవత్సరాలుగా సీఎల్పీ నేతగా ప్రతి సభలో ప్రశ్నించానని గుర్తు చేశారు. కనీస వేతనాలు ఇవ్వడం లేదు చర్యలు తీసుకోండని చెప్పిన టిఆర్ఎస్ సర్కారు వినకుండా కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాగానే కార్మిక శాఖ ద్వారా ఇప్పటికే సంక్షేమ కార్యక్రమాలు మొదలుపెట్టామన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సీఎల్పీ నేతగా చేపట్టిన పీపుల్స్ మార్చ్ సమయంలో బొగ్గు బాబులన్నీ తిరిగిన సందర్భాన్ని తెలుసుకున్న అనుభవాలను వివరించారు. అవి ప్రతి సందర్భంలో తనకు దిక్సూచిగా పనిచేస్తాయన్నారు. ఇందారం ఓపెన్ కాస్ట్ లో ఓ వాచ్ మెన్ జీతం ఎంత అని ప్రశ్నించగా 46,000 అని చెప్పాడు. కొద్ది దూరం వెళ్లి మరో వాచ్మెన్ జీతం గురించి ప్రశ్నించగా 11500 అని వివరించారు. ఒకే ఉద్యోగం వేతనంలో ఎంతో వ్యత్యాసం ఏంటని ఆరా తీస్తే మధ్య దళారుల దోపిడీ. స్థానికులకే 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికే సర్కులర్ జారీ చేసిన విషయాన్ని స్పష్టం చేశారు. ఇటీవల సింగరేణిలో 440 మందికి నేరుగా ఉద్యోగ నియామక పత్రాలు అందించాం మరో 489 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేశాం, కారుణ్య నియామకాల వయసు 35 నుంచి 40 ఏళ్లకు పెంచిన విషయాన్ని భట్టి విక్రమార్క వివరించారు. కూల్ మైండ్స్ వేలంలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొనకపోవడం వల్ల గనులు కోల్పోతున్నామని కార్మిక సంఘాలు మా దృష్టికి తీసుకొస్తే నాడు ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోని బొగ్గు గనులన్నీ సింగరేణికే చెందేలా కొత్త ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇతర ప్రాంతాల నుంచి బొగ్గు దిగుమతి ద్వారా సరఫరా మూలంగా సింగరేణి ఆర్థికంగా నష్టపోయి సంపదను ఉద్యోగాలను కోల్పోయింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఖర్చు పెరిగి బిల్లుల భారం పెరిగిందన్నారు. బొగ్గు ఉత్పత్తిని గణనీయంగా పెంచాలని నిర్ణయించాం. ఏడాది 67 మిలియన్ టన్నుల నుంచి 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నాం. రాబోయే ఐదేళ్లలో 90 నుంచి 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి చేస్తాం. నైని, తాడిచర్ల, కోయగూడెం, రాంపురం బొగ్గు గనులు ఏర్పాటు చేస్తాం దేనిని వదులుకోమన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు ఎటు పోతున్నాయో ఆలోచించాలి, ప్రపంచమంతా పొల్యూషన్ లేని, అతి తక్కువ ధరకు లభించే గ్రీన్ ఎనర్జీ వైపు వెళ్తున్నాయన్నారు. సింగరేణిలో ప్రారంభించిన 10.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఇక్కడితో ఆగదని రాబోయే రోజుల్లో సింగరేణి అన్ని భూముల్లో ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. గత పది ఏళ్లుగా విద్యుత్ పాలసీ లేకపోవడంతో రాష్ట్రానికి ఎవరు రాలేదన్నారు. త్వరలో కొత్త విద్యుత్ పాలసీని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించబోతుందన్నారు. ఓబి వేస్టుల పైన రూఫ్ టాప్, ఫ్లోటింగ్ సోలార్, పంపు స్టోరేజీ ల ద్వారా ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తి చేస్తామన్నారు. కాళీ ప్రదేశాల్లోనే కాకుండా మధ్యతరహా భారీ సాగునీటి ప్రాజెక్టులపై మేజర్ కాలువ కట్టల పైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తామన్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులపై దీని ద్వారా నీటి ఏ వాపరేషన్ తగ్గుతుందని తెలిపారు. ఈ రాష్ట్రానికి కావాల్సిన అంత నాణ్యమైన విద్యుత్తును అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. నేను ఉంటేనే కరెంటు కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు అని ఓ వ్యక్తి మాటలు చెప్పేవారు. వారు ప్రారంభించిన భద్రాద్రి సబ్ క్రిటికల్ టెక్నాలజీ రాష్ట్ర ప్రభుత్వానికి గుదిబండలా మారగా, యాదాద్రి ఇంకా ఉత్పత్తిని ప్రారంభించలేదు అన్నారు. కాంగ్రెస్ సర్కార్ నిర్మించిన ప్రాజెక్టు ద్వారానే గత పది సంవత్సరాలు విద్యుత్ ఉత్పత్తి జరిగిందన్నారు. కరెంటు కావాలా కాంగ్రెస్ కావాలా అని రాష్ట్ర ప్రజలను కేసీఆర్ ప్రశ్నిస్తే.. కరెంటు కావాలి కాంగ్రెస్ కావాలని రాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చారని డిప్యూటీ సీఎం తెలిపారు. మిగులు కరెంటు సాధించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ ప్రక్రియలో తాము విఫలం చెందితే బాగుండని కొందరు మిత్రులు కలలు కంటున్నారు. వారికి స్పష్టంగా చెబుతున్నాం 6 గ్యారంటీల్లో ఇప్పటికే రెండు పూర్తి చేశాం. ఆర్టీసీ ఉంటుందా పోతుందా అనేవారికి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 17.50 కోట్ల జీరో టికెట్లు జారీ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జీరో టికెట్ల మొత్తాన్ని చెల్లించి ఆర్టీసీకి భారీగా ఆదాయాన్ని సమకూర్చాము. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూపు పది లక్షలకు పెంచామన్నారు.